ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 119 | బుధవారం 28 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




## కేంద్ర బడ్జెట్ పై అఖిలపక్ష మీటింగ్

### వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 27 :** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతనమంగళవారం అఖిలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. (మిగతా 2లో)



## పడగొట్టినవన్నీ నిలబెడదాం

- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తీ చేద్దాం..
- 10 జిల్లాలకు 20కి పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తీ లక్ష్యం..
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధికి కార్యాచరణ..
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు..
- రూరల్ రోడ్లు, లాజిస్టిక్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యాన రంగంపై సిఎం సమీక్ష..

**అమరావతి (తెలుగోడు), జనవరి 27 :** రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గ్లోబల్ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. మొత్తం 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేసుకునే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచిందని మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ సమావేశంలో ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, తక్కువ నిధులతో మిగతా 2లో

## కేంద్రం చట్టానికి కూటమి కత్తెర



- ల్యాండ్ టైటిలింగ్ రద్దుతో అభివృద్ధికి బ్రేక్..
- భూ సంస్కరణలపై రాజకీయ ద్వంద వైఖరి..
- పారదర్శక చట్టాన్ని రద్దు చేసిన కూటమి సర్కార్..
- కేంద్రం జోక్యం కోరుతూ ప్రధానికి ధర్మాన లేఖ..

**అమరావతి (తెలుగోడు), జనవరి 27 :** రాష్ట్రంలో భూసంస్కరణల విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ స్వార్థానికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మండిపడుతోంది. కేంద్రం ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రోత్సహిస్తున్న ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని గత వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తే, అప్పట్లో రాజకీయంగా వ్యతిరేకించిన టీడీపీ,బీజేపీ కూటమి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే చట్టాన్ని రద్దు చేయడం ద్వంద్వ వైఖరికి పరాకాష్టగా వైసీపీ అభివర్ణించింది.విదేశీ పెట్టుబడులు, భూవివాదాల పరిష్కారం, పారదర్శక పాలన లక్ష్యంగా తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023ను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రద్దు (మిగతా 2లో)

## కేసులతో వైసీపీని భయపెట్టలేరు

- జోగిరమేష్‌ను పరామర్శించిన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి..
- అక్రమ మద్యం కేసు రాజకీయ కక్షతోనే..
- ప్రతిపక్షంపై వరుస కేసులు.. చంద్రబాబుపై కేసులు ఎందుకు తొలగిస్తున్నారు..
- భూ ఆక్రమణ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్..



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 27 :** ములకలచెరువు అక్రమ మద్యం కేసులో బెయిల్‌పై విడుదలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను ధర్మవరం మాజీ శాసన సభ్యుడు, వైఎస్ఆర్‌సీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు పార్టీ నాయకులు కూడా ఆయన వెంట ఉన్నారు. జోగి రమేష్‌తో కేతిరెడ్డి కొంతసేపు సుదీర్ఘంగా మాట్లాడి, సంఘీభావం తెలిపారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, జోగి రమేష్‌పై నమోదు చేసిన కేసులు పూర్తిగా (మిగతా 2లో)



## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

- యువతకు పార్టీలో సముచిత స్థానం
- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్
- సామాన్య కార్యకర్తలా చంద్రబాబు

**అమరావతి (తెలుగోడు), జనవరి 27 :** టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, (మిగతా 2లో)



## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం



### భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
### వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 27 :** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్-2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలన పై మన నిబద్ధతను బలోపేతం (మిగతా 2లో)

## అటవీశాఖలోనే స్మగ్లింగ్ సపోర్ట్

### శేషాచలం అడవుల్లో క్షేత్రస్థాయి సమీక్ష, నేరుగా చర్యలు - స్మగ్లింగ్ కేసులో ఆధారాలతో నిర్ధారణ
### వైసీపీ మాజీ మంత్రి ప్రభావం వున్న ప్రాంతంలో చర్యలు - ఇద్దరు అటవీ ఉద్యోగులపై శాశ్వత వేటు



**అమరావతి (తెలుగోడు), జనవరి 27 :** ఏపీలో ఎర్రచందనం అక్రమ రవాణాపై అటవీశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉక్కుపాదం మోపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తూ, చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ రవాణాతో నేరుగా సంబంధం ఉన్న అటవీ శాఖ ఉద్యోగులపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.గతంలో చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో స్వయంగా పర్యటించిన పవన్ కళ్యాణ్, అక్కడ జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణా, అటవీ అధికారుల పనితీరుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, స్మగ్లింగ్ కేసులకు సంబంధించిన పాత ఫైళ్లను తెప్పించుకుని సమగ్రంగా పరిశీలించారు.ఈ క్రమంలో 2021లో ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న చిత్తూరు జిల్లా పీలేరు రేంజ్‌కు చెందిన ఇద్దరు అటవీ శాఖ ఉద్యోగులపై విచారణ చేపట్టారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసింది. విచారణలో ఆరోపణలకు తగిన ఆధారాలు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఆ ఇద్దరు ఉద్యోగులను శాశ్వతంగా తొలగిస్తూ అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.శేషాచలం అడవుల్లో ఎన్ని చర్యలు తీసుకున్నా ఎర్రచందనం అక్రమ రవాణా కొనసాగుతుండటంపై అటవీశాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఇప్పటికే సీరియస్ ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. (మిగతా 2లో)

## యాసిడ్ దాడుల కేసులో కీలక తీర్పు



### నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం
### సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 27 :** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలుషాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం (మిగతా 2లో)

## పెళ్లిపేరుతో మోసం.. బెదిరింపులు అబార్షన్లు



### జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మహిళా ఉద్యోగిని
### సంచలన ఆరోపణలు.. వైరల్ వీడియో కలకలం

**అమరావతి (తెలుగోడు), జనవరి 27 :** రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే, ఏపీ కూటమి ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కు సంబంధించిన ఓ వీడియో రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. విపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ వీడియోను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా దీనిపై తీవ్ర చర్చ జరుగుతోంది.సదరు వీడియోలో మాట్లాడిన మహిళా ఉద్యోగిని, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనను ఫేస్ బుక్ ద్వారా పరిచయం చేసుకుని పెళ్లి చేస్తానని నమ్మించి ఏడాదిన్నర కాలంగా తనతో అక్రమ సంబంధం కొనసాగించాడని ఆరోపించారు. ఈ క్రమంలో తనపై మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడ్డాడని, బెదిరింపులతో తన జీవితాన్ని నాశనం చేశాడని ఆమె వాపోయింది. బాధితు రాలి వాదన ప్రకారం, తాను రైల్వే (మిగతా 2లో)

# పడగొట్టినవి నిలబెడదాం



(మొదటి పేజి (తరువాయి)

త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను ముందుగా చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.వెలిగొండ ప్రాజెక్టును ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు,నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు.ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఏర్పడుతుందని, అలాగే 4.30 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ సాధ్యమవుతుందని అధికారులు సీఎంకు తెలిపారు. సీమతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. పోలవరం కుడి కాల్వ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లే అవకాశముందని, తద్వారా పోలవరం,వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టును చేపట్టవచ్చని సూచించారు.ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు సీఎంకు వివరించారు. మూడేళ్లలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు.రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్?గా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దుబాయ్‌కు చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చినట్టు వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ఉద్యాన రంగ అభివృద్ధికి అనుగుణంగా ఎకోసిస్టమ్ డెవలప్‌మెంట్ అవసరమని, దీనికోసం అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.ఉద్యాన రంగ అభివృద్ధిలో భాగంగా రూరల్ రోడ్ నెట్‌వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ చైన్, గోదాములు, పోర్ట్ కనెక్టివిటీ వంటి లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.ప్రాధాన్యత క్రమంలో వెలిగొండ, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్, పాలేరు రిజర్వాయర్, హంద్రీ,నీవా కాల్వలు, గాలేరు,నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణతో పాటు ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

# టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

వరంగల్ (తెలుగోడు), జనవరి 23 :



83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

**సాధారణ పార్టీ నేతలా చంద్రబాబు**
**శిక్షణా తరగతులకు అందిరతో పాటు హాజరు**

టిడిపి కార్యాలయంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. శిక్షణా తరగతులకు హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు అందరితో పాటు పాఠాలు విన్నారు. సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ తరగతుల్లో కూర్చొని పాఠాలు విన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత.. నేతల మధ్య కూర్చొని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. నాయుకులు చెప్పేది శ్రద్ధగా విని.. వర్క్ షాప్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇవాళ ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేష్.... ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్‌నకు కు హాజరయ్యారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ భావజాలం, క్యాడర్ మేనేజ్‌మెంట్, కార్యకర్తలు ప్రాధాన్యం వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొన్నారు.



# కేంద్రం చట్టానికి కూటమి కత్తెర

(మొదటి పేజి (తరువాయి)

చేయడం ద్వారా మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి ప్రధాని మోడీ ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు నేరుగా అడ్డంకులు సృష్టిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది.ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ప్రధాని నరేంద్ర మోడీకి ఘాటు లేఖ రాశారు. ప్రధాని దార్శనికతను అమలు చేయడమే లక్ష్యంగా వైఎస్ జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తీసుకువచ్చిందని, కేంద్రం సూచనల మేరకే ఈ చట్టం రూపొందించబడిందని ఆయన స్పష్టం చేశారు. అయితే 2024లో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో ఈ చట్టాన్ని రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టిందని ధర్మాన విమర్శించారు.
ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో భారత్ 154వ స్థానంలో ఉందన్న సత్యాన్ని విస్మరించి, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించే చట్టాన్ని రద్దు చేయడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. భూవివాదాలను తగ్గించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించాల్సిన సమయంలో, చంద్రబాబు ప్రభుత్వం వెనుకబాటు నిర్ణయాలతో పెట్టుబడిదారులను భయపెడుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు.కేంద్రం ప్రతిపాదించిన చట్టాన్ని అమలు చేసినందుకే అప్పట్లో వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన కూటమి పార్టీలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే అదే చట్టాన్ని రద్దు చేయడం ద్వారా తమ డిమాండ్ తప్పేనని తామే నిరూపించుకున్నాయని వైసీపీ ఎద్దేవా చేసింది. ఈ వ్యవహారంలో ప్రధాని మోడీ తక్షణమే జోక్యం చేసుకుని చంద్రబాబు ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాన ప్రసాదరావు డిమాండ్ చేశారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం




(మొదటి పేజి (తరువాయి)

చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా–ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్–యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5–10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷–జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# పకడ్బందీగా ఏపీపిఎస్సీ పరీక్షలు

**తొలి రోజు 5,718 మందిగాను 2,056 మంది అభ్యర్థులు హాజరు..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :

నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పరీక్షలను సునిశిత పర్యక్షణలో పకడ్బంది ఏర్పాట్లతో కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు. నగరంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు. బిషప్ అజరయ్య కళాశాల పడమట జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నగరంలో ఈనెల 27 నుండి 31వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్ (లైబ్రేరియన్ సైన్స్), ఏఈఈ (సివిల్), హార్టికల్చర్ ఆఫీసర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌ల పోస్టుల భర్తీకి సంబంధించి 17 నోటిఫికేషన్ల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు సంబంధించి 24 కేంద్రాలలో 5,718 మంది హాజరు కావల్సి ఉండగా 2,056 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగిందని 3,662 మంది అభ్యర్థులు గైరుహాజరు అయిన్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్యం, రవాణా, పోలీస్ తదితర శాఖలు పర్యవేక్షణలలో పకడ్బంది ఏర్పాట్లతో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేయడం జంరిగిందని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సంబందిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు.

# కేసులతో వైసీపీని భయపెట్టలేరు

(మొదటి పేజి (తరువాయి)

తప్పుడు కేసులేనని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఆయన్ను జైలుకు పంపారని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అధికారంలో ఉన్న టీడీపీ--జనసేన--బీజేపీ కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు.వైఎస్ఆర్‌సీపీ నేతలు కేసులకు భయపడే రోజులు పోయాయని స్పష్టం చేసిన కేతిరెడ్డి, ఎంతమంది మీద ఎంతమంది కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. అక్రమ కేసులు న్యాయస్థానాల్లో నిలవబోవని, చివరికి నిజమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో ప్రతిపక్షాన్ని అణచివేయాలన్న ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై గతంలో నమోదైన కేసులను ఎందుకు తొలగిస్తున్నారని కేతిరెడ్డి ప్రశ్నించారు. కేసులు తొలగించడం ద్వారా సాక్షులను ప్రభావితం చేసినట్టవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవైపు ప్రతిపక్ష నేతలపై వరుసగా కేసులు నమోదు చేస్తూ, మరోవైపు అధికార పార్టీ నేతలపై కేసులను ఎత్తివేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.తనపై భూ ఆక్రమణ ఆరోపణలు చేస్తున్న వారిపై కూడా కేతిరెడ్డి ఘాటుగా స్పందించారు. దమ్ముంటే ఆరోపణలకు తగిన ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. నిరాధార ఆరోపణలతో వైఎస్ఆర్‌సీపీ నేతల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో పార్టీ గానీ, పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకుడు గానీ వెనకడుగు వేయబోరని, అక్రమ కేసులు, రాజకీయ వేధింపులకు భయపడకుండా ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు.

# అటవీశాఖలోనే స్మగ్లింగ్ సపోర్ట్

(మొదటి పేజి (తరువాయి)

క్షేత్రస్థాయి అధ్యయనం నుంచి నేరుగా పరిపాలనా నిర్ణయాల వరకు ఆయన తీసుకుంటున్న చర్యలు ఇప్పుడు ఫలితాలివ్వడం ప్రారంభమయ్యాయి.వైసీపీ మాజీ మంత్రి పెద్దిరామచంద్రారెడ్డి ప్రభావం ఉన్న ప్రాంతంగా పేరున్న పీలేరు రేంజ్‌లోనే అటవీ శాఖ ఉద్యోగులపై పవన్ కళ్యాణ్ వేటు వేయడం రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. అక్రమాలకు రాజకీయ రంగు ఉన్నా సరే, బాధ్యులపై చర్యలు తప్పవన్న పవన్ వైఖరి స్పష్టమైన సంకేతంగా భావిస్తున్నారు.

# బడ్జెట్‌పై అఖిలపక్ష మీటింగ్

(మొదటి పేజి (తరువాయి)

అయితే, బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక తీర్పు

(మొదటి పేజి (తరువాయి)

విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

## పెళ్లిపేరుతో మోసం.. బెదిరింపులు

# అబార్షన్లు

(మొదటి పేజి (తరువాయి)



కోడూరులో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తుండగా, సుమారు ఏడాదిన్నర క్రితం ఫేస్‌బుక్ ద్వారా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పరిచయం పెంచుకున్నాడు. తన వ్యక్తిగత నేపథ్యం, కుటుంబ పరిస్థితులపై పూర్తి సమాచారం సేకరించిన అనంతరం చనువుగా మెలిగాడని తెలిపింది. ఈ క్రమంలో న్యూడ్ వీడియో కాల్స్ చేయాలని వేధించాడని, అంగీకరించకపోతే తన జీవితాన్ని నాశనం చేస్తానని బెదిరించినట్లు ఆరోపించింది.

ఒకరోజు కారులో తీసుకెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని, ఈ విషయం బయటపెడితే చంపేస్తానని బెదిరించినట్లు ఆమె వీడియోలో పేర్కొన్నారు. పలుమార్లు శారీరకంగా దాడి చేశాడని, తీవ్ర భయభ్రాంతులకు గురిచేశాడని వాపోయింది.

అత్యంత సంచలనంగా, గత ఏడాదిన్నర కాలంలో తనకు ఐదు సార్లు అబార్షన్ చేయించాడని బాధితురాలు ఆరోపించింది. పెళ్లి చేస్తానని హామీ ఇవ్వడంతోనే మొదటి అబార్షన్‌కు అంగీకరించానని, ఆ తర్వాత కూడా అదే ఒత్తిడి కొనసాగిందని తెలిపింది. ఆగస్టులో మొదటి ప్రెగ్నెన్సీ వచ్చినప్పుడు బలవంతంగా అబార్షన్ చేయించుకున్నానని వీడియోలో వెల్లడించింది.ఇక, తన భర్తకు ఫోన్ చేసి విడాకులు ఇవ్వాలని బెదిరించాడని, అంగీకరించకపోతే చంపేస్తానని హెచ్చరించినట్లు ఆమె ఆరోపించింది. ఈ ఘటనల నేపథ్యంలో తన కుటుంబం తనకు దూరమైందని, భర్త తన బిడ్డను తీసుకుని వెళ్లిపోయాడని తెలిపింది. గత ఆరు నెలలుగా పూర్తిగా ఒంటరిగా జీవిస్తున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ఇటీవల తాను పెళ్లి చేసుకోనని, నీ గురించి ఎవడు వస్తాడో చూస్తానని బెదిరించి 20 రోజులుగా పూర్తిగా వదిలేశాడని బాధితురాలు వీడియోలో పేర్కొన్నారు.ఈ వీడియో బయటకు రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. అధికార జనసేన పార్టీతో పాటు కూటమి ప్రభుత్వంపై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నుంచి ఇంకా అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.



కోనాపురం గ్రామానికి చేరుకున్న పిఎబిఆర్ నీరు

# కోనాపురం చేరిన పిఎబిఆర్ నీరు

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు .. కోనాపురం రైతులు .

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 27 :**
పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నార్త్ కెనాల్ నుండి క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్ రైట్ కెనాల్ ద్వారా పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామానికి నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్ రైట్ కెనాల్‌కు ఎప్పుడు ఇంతటి నీరు రాలేదని రైతులు ఆనంద పడుతున్నారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి సాగు నీరు, తాగు నీటికి నీరు అందించి తమకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే నీరు రావాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.




ప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# రోడ్డు ప్రయాణాలు, భద్రతపై ప్రయాణికులకు అవగాహన

### కనేకల్ ఎస్సై నాగమధు..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 27 :**
రోడ్డు ప్రమాదాలు భద్రతపై కనేకల్ ఎస్సై నాగమధు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని ఎస్సై కలిపారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ సర్కిల్ ప్రాంతం లోని ప్రధాన కూడలిలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. పెట్రోల్ బంక్ యాజమాన్యం, బైక్ షోరూం యాజమాన్యం, మరియు ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరి అన్నారు. డ్రైవింగ్లో మొబైల్ మాట్లాడడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తదితరు ప్రమాదం కలిగించే పనులు చేయరాదన్నారు. ఫ్లెక్సీలు ద్వారా ఈ అవగాహన కల్పించారు. మనిషి ప్రాణం ఎంత విలువైనదని ఒక ప్రాణానికి ప్రమాదం జరిగి మరణించడం వల్ల వారి కుటుంబం మొత్తం సైతం వీధినపడే ప్రమాదం ఉందన్నారు. ప్రయాణం చేసేటప్పుడు తమను నమ్ముకుని ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులు ఉన్నారని గ్రహించాలన్నారు.





వాహనాల ప్రమాద నివారణపై పోస్టర్ విడుదల చేస్తున్న సీఐ శ్రీనివాసులు

# రహదారుల భద్రతపై డ్రైవర్లకు అవగాహన

### సీఐ. శ్రీనివాసులు..

**యాడికి (తెలుగోడు), జనవరి 27 :**
యాడికి బస్టాండ్ ఆవరణలో మంగళవారం సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు రహదారి భద్రత , రోడ్డు నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవర్లు తప్పకుండా రోడ్డు నియమాలను పాటించాలని , రహదారికి ఇరువైపులా ఉన్న రోడ్డు సూచికలను గమనిస్తూ వాహనాలు నడపాలని , ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని. మద్యం సేవించి వాహనాలు నడప రాదని , ద్విచక్ర వాహనాలలో ట్రిపుల్ రైడింగ్ నేరమని , రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలను ఎడమవైపునే నడపాలని , సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని తదితర వాటిపై ప్రజలకు సూచనలు సలహాలు అందించారు. జిల్లా ఎస్పీ జగదీష్ తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు పాటుపడాలని , అది మనందరి కర్తవ్యంతోపాటు బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు తోపాటు. హెడ్ కానిస్టేబుల్ రంగనాయకులు.పోలీసు శ్రీనివాసులు సిబ్బంది తోపాటు వాహన డ్రైవర్లు. ప్రజలు పాల్గొన్నారు.




రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కలిగిస్తున్న దృశ్యం

# శాంతికి భంగం కల్గించే వారిపై జీరో టాలరెన్స్

### బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్‌పై కఠిన చర్యలు.. జిల్లా ఎస్పీ జగదీష్..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 27 :**
అరాచకాలు, నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ప్రజాశాంతికి భంగం కల్గించే వారిపై జీరో టాలరెన్స్ చేపడతామని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజా శాంతిని భంగం చేసే వ్యక్తులపై పోలీస్ శాఖ సహనం చూపదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే చట్టంలోని గరిష్ట శిక్షలను కూడా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ జగదీష్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రతి వ్యక్తి, ఏ స్థాయిలోనైనా ఉన్నా, నిష్పక్షపాతంగా, కఠినంగా చర్యలు ఎదుర్కొంటాడన్నారు.
పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన మంజుల నవీన్‌పై రౌడీషీట్ ఉందని, ఇతను 2014 నుండీ మొత్తం 12 నేరాలకు ఒడిగట్టాడని, వివిధ నేరాలకు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగం కల్గిస్తుండటంతో 2023 సంవత్సరంలో పి.డి.యాక్టు ప్రయోగించి జైలుకు తరలించామని తెలిపారు. జైలు నుంచి బయటికి వచ్చాక ముందస్తు చర్యలులో భాగంగా ఇతను సత్ప్రవర్తనతో కొనసాగేందుకు పుట్లూరు మండల తహశీల్దార్ ముందు బౌండోవర్ చేయించారని, ఆ సందర్భంగా రూ.50 వేలకు ష్యూరిటీ బాండ్లు ఇచ్చాడని తెలిపారు. అయినప్పటికీ ఇతనిలో మార్పు రాలేదని, మళ్లీ పాత పంథానే కొనసాగించాడన్నారు. గత ఏడాది 2 నేరాలకు పాల్పడ్డాడని, ఈనేపథ్యంలో ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్లూరు సిఐ సత్యబాబు పుట్లూరు మండల తహశీల్దార్ శేషారెడ్డికి లేఖ వ్రాశారని, దీంతో మంజుల నవీన్ నుండీ బౌండోవర్ షూరిటీ అమౌంటు రూ.50 వేలు కట్టించుకున్నారని తెలిపారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. ప్రజల శాంతి భద్రతలను భంగం చేసే ప్రయత్నాలు ఎప్పటికీ సహించ బడవని, ప్రజాశాంతికి భంగం చేసేవారిపై ఏమాత్రం ఉపేక్షించమని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఆలయ చైర్మన్ రమేష్ నాయుడుతో ప్రతాప్ రెడ్డి

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 27 :**
శ్రీశైల మల్లన్నను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి దర్శించుకున్నారు. శ్రీ శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థాన పాలక మండల ఛైర్మెన్ రమేష్ నాయుడుతో కలిసి సోమవారం ప్రతాపరెడ్డి స్వామి వారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం తాడిపత్రిలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక మైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయాలను సందర్శించవలసినదిగా శ్రీ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మెన్ రమేష్ నాయుడుని బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు.

# ఇంటి పట్టాల కోసం వామపక్షాల ర్యాలీ

**కనేకల్ (తెలుగోడు), జనవరి 27 :**
కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో మూడు సెంట్లు, గ్రామాల్లో రెండు సెంట్లు అందించే క్రమంలో నిర్లక్ష్యం చేయడానికి వ్యతిరేకంగా కణేకల్‌లో మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి ఎమ్మార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వామ పక్ష నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు టౌన్ సర్వే నంబర్ 4041లో ఆనాటి ఎమ్మార్వో రెండు సెంట్లు స్థలం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అయితే ఆ లేవుట్లలో మౌలిక వసతులలైన నీరు, కరెంటు, రోడ్లు లాంటి సౌకర్యం కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగయ్యిందన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం కూడా మౌలిక వసతులు కల్పించలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం సైతం కనుమరుగైందన్నారు. తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణం లేనివారు ఉండకూడదని చెప్పినా జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చాక గత ప్రభుత్వం ఇచ్చిన లేవుట్లపై అధికారులను ఉసిగొలిపి ఆ లేవుట్లలో అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అక్రమంగా ఆ లేవుట్లకు అధికారికంగా ఇచ్చిన పట్టాలను రద్దు చేశారన్నారు. అధికారుల ద్వారా చెప్పించి పేదలను భయాందోళనకు గురి చేసి వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు లాక్కున్నారన్నారు.. ఇచ్చిన హామీని జగన్ కాలనీగా పేరు పెట్టి వారు



కనేకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

అనుచరులకు ఆ స్థలాలు కట్ట బెట్టారన్నారు. అప్పట్లో వామపక్షాల ఆధ్వర్యంలో 41 సర్వే నంబర్లకు హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకున్నామన్నారు. ఆ లేవుట్లో 90 శాతం నిర్మాణాలు పూర్తి అయిపోగా మిగతా 10 శాతం ఖాళీగా ఉన్నాయన్నారు. అవి కూడా నిర్మాణాలు చేపడుతుంటే రెవిన్యూ అధికారులను ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామి గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం శ్రీకారం చుట్టగా ఈ ప్రభుత్వం ఎక్కడా ఇంటి స్థలాలు కోసం భూమి కొనుగోలు చేయకుండా అరకొర మిగిలి ఉన్న ఆ భూమిని అధికారుల ద్వారా లాక్కునే కార్యక్రమం చేస్తున్నారన్నారు. ఆ లేవుట్లలో అధికారికంగా దౌర్జన్యంగా అక్రమంగా బోర్డులు నాటడం చాలా బాధాకరం అన్నారు. గతంలో ఇచ్చిన స్థలాలు జోలికి రాకుండా ఇచ్చిన హామీని ఇంటి స్థలాలు ఇవ్వాలంటే ప్రైవేట్ భూములు కొనుగోలు చేసి నిరుపేదలకు మూడు సెంట్లు ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున, మండల కార్యదర్శి మణియార్ గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శిలు ముల్లా శర్మాస్ వలి, బషీర్ అహ్మద్, రైతు సంఘం నాయకులు ఎం తిప్పేస్వామి, హనుమేష్, హుసేన్, జిలాన్, చంద్ర హుస్సేన్, టైలర్ దాదు, బాష, బూదగవి రవి, తిప్పేస్వామి, కె.పి తిప్పేస్వామి,ఓ పి డి ఆర్ నాయకులు రాయుడు, ఐ ఎఫ్ టు బండ్ల చిక్కన్న, ఎమ్మార్పీఎస్ రామంజి, గంగాధర, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మండల కార్యదర్శి అబిదాబి, శర్మాస్, బి పద్మావతి, వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్‌కు వి నతిపత్రం అందిస్తున్న వామపక్ష నాయకులు



# భీష్మ ఏకాదశిని పండుగలా జరుపుకుందాం

### జిల్లా బెస్త సేవా సంఘం..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 27 :**
గంగ పుత్రుడు, కురుకుల పితామహుడు, త్యాగశీలి, శత్రుభయంకరుడు, మహాభారతానికి మూల పురుషుడు అయిన భీష్మ ఏకాదశిని ఈనెల 29న ఘనంగా నిర్వహించాలని బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి రమణ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గంగపుత్రుడు తమ ఇంటిలో భీష్ముని చిత్రపటానికి పూజలు నిర్వహించి స్మరించుకోవాలని అన్నారు. చరిత్రలో ఇంత ప్రాధాన్యత కలిగిన భీష్మ ఏకాదశిని గంగ పుత్రులు ప్రతి నియోజకవర్గం, గ్రామం, మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. బెస్త సేవా సంఘం కమిటీ నాయకులు బాధ్యతగా జరిగిన కార్యక్రమం మీడియాలో వచ్చేటట్టుగా చూడాలని, తద్వారా భీష్మ ఏకాదశిని రాష్ట్ర పండుగగా ప్రకటించే విధంగా ప్రభుత్వం కన్నులు తెరిపించాలని పిలుపునిచ్చారు.
గురువారం ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని ఆదర్శనగర్ గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో బెస్త సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భీష్మ పితామహుని విగ్రహానికి పూలమాల అలంకరణ, పూజ నిర్వహిస్తామన్నారు. నగరంలోని ప్రతి ఒక్క గంగపుత్రుడు, గంగ పుత్రిక హాజరై భీష్ముని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఉత్తమ సేవా అవార్డు సాధించిన అంగన్వాడీ సూపర్వైజర్‌కు ఘన సన్మానం

**యాడికి (తెలుగోడు), జనవరి 27 :**
యాడికి మండల కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ కుమారిని సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని ఆమె చేసిన ఉత్తమ సేవలకు సోమవారం జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్ ఉత్తమ సేవా అవార్డును ప్రధానం చేశారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా తగు ప్రణాళికలు రూపొందించి , వాటిని అమలుపరచడం , అంగన్వాడి కార్యకర్తలు , సిబ్బందికి ఎప్పటికప్పుడు తర్ఫీదునిస్తూ చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలపై ఆకర్షణ కలిగేలా , ఆకర్షణీయమైన ఆట బొమ్మలు , పాటలు , నృత్యాలతో ఆకట్టుకునే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తుండడం , ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహారమును సరైన పద్ధతిలో చిన్నారులకు అందేలా చూడడం , వీటికి ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయడం , అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక సమావేశాలలో తనదైన శైలిలో ముద్రవేస్తూ బోధనలను క్రమబద్ధీకరించుకునేలా చేయడం తదితర ఉత్తమోత్తమ సేవలకు జిల్లా అధికారులు గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఆమె సేవలకు అవార్డును ప్రధానం చేయడం పట్ల స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం అంగన్వాడీ సూపర్వైజర్ విజయ కుమారిని తాడిపత్రి ప్రాజెక్ట్ కార్యదర్శి మహాలక్ష్మి దేవి ఆధ్వర్యంలో శాలువాలతోను ప్రత్యేక పూలమాలతోను సన్మానించారు. అలాగే మరో అంగన్వాడి కార్యకర్తలు హేమవతి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారికి శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తాడిపత్రి ప్రాజెక్ట్ కార్యదర్శి మహాలక్ష్మి. కుమారి. లక్ష్మీదేవి. హేమావతి సరస్వతి. పద్మావతి.రోహిలత. ఆదిలక్ష్మి. అరుణ కుమారి. తదితర అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



యాడికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారికి ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా సన్మానిస్తున్న దృశ్యం



యాడికి అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారిని సన్మానిస్తున్న కార్యకర్తలు హేమావతి



అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి (తెలుగోడు), జనవరి 27 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం ఈటే ప్రసాదు, భార్య శ్యామల, కుమార్తె మేరీ స్టెల్లా,కుమారుడు అభిషేక్ వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయిలకు అన్నదానం ఏర్పాటు చేశారు. కుమారుడు అభిషేక్ నాలుగు సంవత్సరాలు చదువు పూర్తి చేసుకుని ఇతర దేశాలకు పంపించాలనుకున్నారు. అందుకు కృతజ్ఞతగా వృద్ధులకు అన్నదానం చేసి పెద్దల దీవెనలు తీసుకోవాలని ఆశతో, అగాపే ఆశ్రమంలోనికి కుటుంబం అంతా కలిసి వచ్చి వృద్ధుల ఆశీస్సులు తీసుకొని వారికి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఈటే సహోదరులు, తల్లి,కోడళ్ళు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుమారున్ని ఆశీర్వదించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ

### ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు విజయ్ కుమారి, శంషాద్ బేగం..

**యాడికి (తెలుగోడు), జనవరి 27 :**
యాడికి మండలంలోని యాడికి. రాయల చెరువు గ్రామాలలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లు విజయ్ కుమారి.శంషాద్ బేగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీ చేపట్టారు. యాడికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి రాయల్ చెరువు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై నిర్మూలల ప్రజలకు అవగాహన ర్యాలీ కలిగించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చుడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల ప్రచార కార్యక్రమం చేపట్టిందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలతో చాలా అనర్థాలు జరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు అనంతరం అంగన్వాడి సిబ్బందితో బాల్య వివాహల నిర్మూలలపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో , సూపర్వైజర్లు విజయ్ కుమారి.శంషాద్ బేగం. తాడిపత్రి ప్రాజెక్ట్ కార్యదర్శి మహాలక్ష్మి దేవి. అంగన్వాడి వర్కర్ , కుమారి. లక్ష్మీదేవి. హేమావతి. సరస్వతి పద్మావతి. రోహిలత. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



యాడికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడి సిబ్బంది



యాడికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలనపై ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడి సిబ్బంది



రాయల చెరువులో బాల్య వివాహాల నిర్మూలనపై ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం అధ్వరంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



పంపిణీకి సిద్ధంగా ఉన్న యూరియా

# పంపిణీకి యూరియా సిద్ధం

**మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి..**

**అమరాపురం (తెలుగోడు), జనవరి 27 :**
మండల పరిధిలోని తమడేపల్లి గ్రామ పంచాయతీ రైతు సేవా కేంద్రంలో యూరియా 260 సంచులు రావడం జరిగిందని కావలసిన రైతులు కొనుగోలు చేసుకోవచ్చని మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి తెలిపారు. రైతు సేవా కేంద్రం నందు యూరియా రైతులకు పంపిణీ చేయడానికి మండల కన్వీనర్ దేవగనపల్లి కృష్ణమూర్తి సిద్ధం చేశారు. నిరంతరం పంపిణీ చేస్తామని కావలసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. డీలర్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ రెడ్డి, బూత్ కన్వీనర్ రామలింగప్ప, నాగేశ్వర, వి. ఎస్. ఏ. వరలక్ష్మి తదితరులు ఉన్నారు.




మంటలను అదుపు చేస్తున్న గ్రామస్తులు

# మంటల్లో కాలిపోయిన వరిగడ్డి

**తాడిమర్రి (తెలుగోడు), జనవరి 27 :**
మండల పరిధిలోని పిన్నధరి గ్రామంలో మంగళవారం రోజున సాయంకాలం నంద్యాల నుండి పశువుల కోసం ఐచర్ వాహనంలో వరిగడ్డి వేసుకొని వస్తుండగా గ్రామంలోకి రాగానే వరిగడ్డిలో మంటలు గమనించిన గ్రామ ప్రజలు వెంటనే ఫైర్ స్టేషన్కి ఫోన్ చేసి సమాచారం తెలిపారు. ధర్మవరం నుండి బయలుదేరి వచ్చేసరికి హుటాహుటిన గ్రామస్తులంతా కలిసి బిందెలతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే బత్తలపల్లి తాడిమర్రి ఏఈలకు సమాచారం తెలిపి మోటర్లు కరెంటు వదలాలని గ్రామస్తులు కోరగా వెంటనే స్పందించి మూడు పేస్ల కరెంటు రెండు గంటల పాటు వదిలారు. గ్రామంలోని యువకులు,శివమాల ధరించిన శివ భక్తులు ఐచర్ లో ఉన్న గడ్డి కిందకి లాగి ప్రయత్నం చేశారు. అంతలోనే ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్ రావడంతో ఐచర్ కు ప్రమాదం తప్పింది. అందరూ కలిసి కష్టపడినందున ఐచర్ కు పెద్ద ప్రమాదం తప్పింది.

# కంది విత్తనాలు కొనుగోలు ప్రారంభం

**మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్ గణేష్..**

**అమరాపురం (తెలుగోడు), జనవరి 27 :**
అమరాపురం మండల పరిధిలోని రైతుల నుంచి కంది విత్తనాలను కనీసం మద్దతు ధర రూ .8, 000, క్వింటాల్ ప్రభుత్వ నిబంధన ప్రకారు కొనుగోలు చేస్తున్నట్లు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్ గణేష్ తెలిపారు. ఏ.పీ. మార్క్ పేడ్ జిల్లా కొనుగోలు కేంద్రం ద్వారా నిర్వహించబడుతాయని, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పంట పాస్ బుక్, రైతు నమోదు వివరాలు సచివాలయంలో ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న వాళ్ళు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్ సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కంది విత్తనాలను కొనుగోలు చేస్తామని తెలిపారు. కంది విత్తనాలలో తేమ శాతం ప్రభుత్వం నిబంధనాల ప్రకారం ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలు కూడా పాటించవలసి ఉంటుందని, రైతులు రైతు సేవ కేంద్రాల అధికారులను సంప్రదించాలని, కొనుగోలు చేసిన కంది విత్తనాల ధరను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్ గణేష్ తెలిపారు.




# కాళికాంబ కమటేశ్వర స్వామికి పూజలు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో వెలిసిన శ్రీ కాళికాంబ కమటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచినే స్వామి వారికి సుప్రభాత సేవలు కుంకుమార్చన పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ పూలమాలతో ప్రత్యేకంగాలంకరించి పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగంతో పాటు ఆలయ అధ్యక్షులు ప్రకాష్ ఆచారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి మంగళ, శు క్రవారల్లో స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.



# ఆదర్శ పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ

**ప్రిన్సిపాల్ విజయ కుమారి..**

**అగళి (తెలుగోడు), జనవరి 27 :**
స్థానిక ఆదర్శ పాఠశాల కళాశాల 13వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ప్రిన్సిపల్ విజయకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు కృష్ణమూర్తి రాజు,చంద్రశేఖర్ నాయుడు, మాజీ సర్పంచ్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి మాత అమ్మవారి చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విద్యార్థులు ఈ సందర్భంగా అమ్మవారిని మంచి విద్యాబుద్ధులను ప్రసాదించాలని కోరుకున్నారు.ఎంఈవోలు మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులను సమయపాలన పాటించి క్రమశిక్షణతో చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం బాలబాలికలతో సాంస్కృతిక నృత్య నాట్యాలు ప్రదర్శింపజేసి బహుమతులు అందజేశారు.అతిథులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల తదితర సిబ్బంది పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం. బహుమతులను అందుకున్న విద్యార్థులు



అతిథులకు జ్ఞాపికలను అందించి సత్కరించిన దృశ్యం

# ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన కృష్ణమూర్తికి ఆత్మీయ సన్మానం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా రొళ్ల మండల వనరుల కేంద్రం ( ఎంఆర్సి )లో డేటా ఆపరేటర్గా పనిచేస్తున్న కృష్ణమూర్తి సేవలకు గుర్తింపు గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకొన్నరు. కృష్ణమూర్తి విధుల్లోకి చేరినప్పటి నుండి కృష్ణమూర్తి మండలంలో ఉపాధ్యాయులకు మంచి సేవలు చేసారని తెలిపారు. ఉపాధ్యాయులు కు అన్నివిధాలుగా ఉండి విద్యాశాఖ అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల నిర్వహణ లో ప్రణాళికల అమలులో మంచి సహకారం అందించేవారని మండల ఉపాధ్యాయ బృందం కృష్ణమూర్తి సేవలను కొనియాడి ఘనంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో మండలం లోనీ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు యంజారప్ప, రొళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ,సుధాకర్, శ్రీకాంత్, అంజినేయులు,డి ఆర్ తిప్పేస్వామి, తిప్పేస్వామి, మారుతీ, శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, రెడ్డప్ప, అనిల్ కుమార్, చంద్రబాబు , హరికుమార్,చిన్నికృష్ణ, నాగరాజు, నాగేంద్ర, ఎం ఆర్ సి సిబ్బంది సి ఆర్ పి లు భాగ్యమ్మ, రవి, గిరిరాజు, తిమ్మరాజు పాల్గొన్నారు.




ఉత్తమ డేటా ఆపరేటర్గా ఎన్నికైన కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు సిఆర్పిలు

# ఇంటి పట్టాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
మండల పరిధిలోని గొట్టుగురికి గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు టిడిపి నాయకులు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని మడకశిర లో ఈనెల 23 న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటి పట్టాలు పంపిణీ చేయని వారికి గ్రామాల్లోనే మంగళవారం నాయకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, డీలర్ మంజునాథ్,మాజీ డీలర్ గోవిందరాజు, నాయకులు శివన్న, గౌడనాగరాజు, కుమార్,గోవిందప్ప, తిమ్మారెడ్డి, పూజారి తిమ్మన్న, మూడ్లగిరియప్ప, రంగప్ప, గంగాధర్, బూత్ ఇంచార్జ్ వెంకటేష్, క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పట్టాల పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



ఇంటి పట్టాల పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# అమరాపురం - వీరప సముద్రం రోడ్డు పనుల పరిశీలన

**అమరాపురం (తెలుగోడు), జనవరి 27 :**
మండలంలో అమరాపురం నుంచి వీరప సముద్రం బార్డర్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పరిశీలించారు. ఈ రోడ్డు గత నాలుగు సంవత్సరాల నుంచి గుంతల మయం, కంకర తేలడంతో మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, చొరవతో రోడ్డు మరమ్మతు పనుల కు నిధులు మంజూరు చేశారని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పేర్కొన్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించడం, గుంతలను పూడ్చి చదును చేయడం పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి వీరపసముద్రం మంజునాథ్ ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్



రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఓ శ్రీధర్

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
మండలంలోని మల్లినమడుగు,బీజి హళ్లి , జీరిగే పల్లి, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తనిఖీ చేసారు.అన్ని రికార్డులను పరిశీలించి పిల్లలు రాసిన వర్క్ బుక్ లను పరిశీలించారు. కొన్ని పాఠశాలలలో పిల్లలు రాసిన జవాబులను సరిదిద్ద లేదని కావున ఉపాధ్యాయులందరూ వర్క్ బుక్కులను అప్డేట్ లో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఎఫ్ ఎ 3 అసెస్మెంట్ పుస్తకాలను పరిశీలించారు. పిల్లలు జవాబులు సక్రమంగా రాశారా లేదా అని పరిశీలించ కుండా టిక్ మార్క్ వేయరాదన్నారు. వాటిని పూర్తిగా చదివాకే మార్కులను వేయాలని ఉపాధ్యాయులందరూ గమనించాలని తెలియజేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రుచి చూసారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ శ్రీధర్



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఏఓ శ్రీధర్



బిసి వెల్ఫేర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

# ఆదరణ-3 పథకం ద్వారా చేతివృత్తులకు పనిముట్లు

**రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
బిసి చేతివృత్తుల కులాలకు ఆదరణ-3 పథకం ద్వారా పనిముట్లు అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టుతుందని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. విజయవాడ గొల్లపూడి బీసీ వెల్ఫేర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో కమిషనర్ మల్లిఖార్జున, సెక్రటరీ సత్యనారాయణ, భీమశంకర్ జనరల్ మేనేజర్, బీసీ కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు తో సమావేశాన్ని నిర్వహించినట్లు అయన తెలిపారు. బీసీలకు రాబోయే కాలంలో ఆదరణ-3 పథకం ద్వారా చేతివృత్తుల వారికి అవసరమైన పనిముట్లు అందజేయడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలియజేశారు. ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీల రక్షణ చట్టం, బీసీలను సామాజికంగా కుల దూషణ చేయడం, బీసీలను విమర్శించేలా లేదా కించపరిచేలా మాట్లాడిన చట్టపరమైన చర్యలను తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని తెలిపారు.బీసీల గౌరవ మర్యాదలను కాపాడేందుకు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి త్వరలోనే బీసీల రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నారని తెలియజేసారు.

# నాలుగు తులాల బంగారం చోరీ

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 27 :**
గొర్రెలకు కాపలాగా పడుకోగా ఇంట్లో దొంగలు పడి నాలుగు తులాల బంగారు చైనుక ఎత్తుకెళ్లినట్లు బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన పాలెం వసికేరప్ప తన భార్య లక్ష్మీదేవి ఇరువురూ ఇంటి పక్కన ఉన్న గొర్రెలకు కాపలాగా పడుకొని ఉన్నారు. ఇంట్లో కొడుకు, కోడలు బెంగుళూరు వెలుతూ అక్కడికి ఎందుకు బంగారం అని ఇంట్లో ఇచ్చి వెళ్లినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఆ బంగారు చైనును బెడ్రూంలోని మంచంకు ఉన్న డ్రాలో దాచిపెట్టినట్లు తెలిపారు. రాత్రి గొర్రెలకు కాపలాగా వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు మెండి ఇంట్లోకి ప్రవేశించారు. మంచంకు ఉన్న డ్రాలో ఉంచిన బంగారు చైనును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఇంటికి రాగా తలుపులు తెరిచి ఉండడంతో అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా మంచంకు ఉన్న డ్రాను పెకిలించి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇంటి పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ఎస్సై సోమశేఖర్

# కొల్లాపూరి మహాలక్ష్మికి ఘనంగా జ్యోతుల ఉత్సవాలు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 27 :**
మండలంలోని లక్కప్పనపల్లి గ్రామంలో మంగళవారం రత్నగిరి కొల్లాపూరి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని రత్నగిరి నుంచి మేళతాళలతో వాయిద్యాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా లక్కప్పనపల్లి గ్రామానికి తీసుకెళ్ళి పట్టంగా కూర్చోపెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా లు భక్తి శ్రద్దలతో ఉపవాసదీక్షతో జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి జ్యోతులను అర్పించి మొక్కులను తీర్చుకొన్నారు.



ప్రత్యేక అలంకరణలో కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి జ్యోతులు అర్పించిన మహిళలు

# గణతంత్ర వేడుకల్లో బహుమతి అందుకున్న రేవతి

**అమరాపురం (తెలుగోడు), జనవరి 27 :**
మండలంలో హల్కూర్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని రేవతి మార్చ్ఫాస్ట్కి ఎంపిక కావడంతో సోమవారం జరిగిన అమరావతి లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అత్యంత ప్రతిభ కనబర చడంతో ఉత్తమ బహుమతి అందుకున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోనే బహుమతి అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.



షీల్డ్ కప్పుతో రేవతి



పోలీసులతో రేవతి బృందం



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి దేవి

# అంగన్వాడీ కేంద్రాల్లో పనివేళలు తప్పనిసరిగా పాటించాలి

**ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి దేవి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 27 :**
అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు, ఆయాలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి దేవి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామంలో నిర్వహించిన ఐసీడీఎస్ సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొని అంగన్వాడీ సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలన్నారు. నిర్ణీత సమయాల్లో కేంద్రాలు తెరిచి ఉండటంతో పాటు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన సేవలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా అందించబడుతున్న పౌష్టికాహారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా పంపిణీ చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని ఆమె హెచ్చరించారు. లబ్ధిదారుల హాజరు, పోషణ వివరాలు, రికార్డుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని తెలిపారు. కేంద్రాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అలాగే తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



పల్లెపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# పల్లెపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**కోసిగి (తెలుగోడు), జనవరి 27 :**
కోసిగి మండలం పల్లెపాడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న వేసిన పొలాలలో కత్తెర పురుగు గమనించడం జరిగిందని కత్తెర పురుగు ఉద్రుత్తిని కనుక్కోవడానికి ఎకరాకు 6 చొప్పున లింగాకర్షకు బుట్టలు అమర్చుకోవాలని తెలిపారు. కత్తెర పురుగు నివారణ కోసము లీటర్ నీటికి 0.5 గ్రాముల ఇమామెట్టిన్ బెంజోయేట్ లేదా లీటర్ నీటిలో 0.3 మిల్లీ లీటర్ల క్లోరంట్రా నిడిప్రోలు అనే పురుగుమందును సుడులు తడిచే విధంగా పిచికారి చేయాలని తెలిపారు. 10 కేజీల కార్బోఫరాన్ గులకలను 20 కేజీల ఇసుకలో కలిపి సుడులలో పడే విధంగా చల్లుకున్నట్లయితే మంచి ప్రభావాన్ని చూపిస్తుందని తెలిపారు. రైతులు వేసిన అన్ని పంటలను పంట నమోదు చేయించుకోవాలని, నమోదు కొరకు సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి బసవ రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా డి. బెళగల్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులతోమరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. వెంకటేశ్వర్ రెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న దృశ్యం

# మీరు సాధించిన ఉద్యోగం గ్రామానికి గర్వకారణం

**ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం**

**కోసిగి (తెలుగోడు), జనవరి 27 :**
గత మెగా డియస్సిలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామ యువకులు వెంకటేష్, బసవలింగ,అయ్యప్పల ను దొడ్డి బెళగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,యం పి పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలీఖాన్ నాయకులు మాజీ ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు అధ్వర్యంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ మాల పద్మమ్మ,జి.పి సిద్దప్ప గౌడ్,గుండేష్, రాజశేఖర్ రెడ్డి, రామయ్య,ఉసేని,ఉరుకుందప్ప, బసవలింగప్ప, ఈడిగ భీమయ్య,సాతర్ల శ్రీను,దొడ్డి రంగారెడ్డి, గోపాల్, నర్సారెడ్డి, తదితరులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు సల్మాన్ రాజు మాట్లాడుతూ మీరు సాధించిన ఉద్యోగం గ్రామనికే గర్వకారణం అని గ్రామంలో యువత పోటిపడి చదివి మరిన్ని ఉద్యోగాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మేకల ఉసేని, తలారి హనుమంతు,తలారి బసవ, సీతారాముడు, బాలస్వామి, దేవదాసు, పేతురు, విజేత యూత్ అధ్యక్షులు నాగరాజు, హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బొమ్మన శ్రీరామ్ రెడ్డిని కలిసిన మండల కన్వీనర్ ఆలమూరు పరంధామ రెడ్డి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 27 :**
శింగనమల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్?గా నూతనంగా నియమితులైన ఆలమూరు పరంధామ రెడ్డి, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ బొమ్మన శ్రీరామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం శింగనమల మండలం నరసాపురం గ్రామంలోని బొమ్మన శ్రీరామ్ రెడ్డి నివాసానికి చేరుకున్న పరంధామ రెడ్డి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పరిణామాలు మరియు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వారు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పరంధామ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బొమ్మన అనుచరులు పాల్గొన్నారు. మండలంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా పరంధామ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## రైతు సంఘం ధర్నా

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 27 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనయ్య మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో రీ సర్వే సందర్భంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సమస్యలు పరిష్కారంచడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. మండల పరిధిలోని మేకడోణ గ్రామంలో గతంలో ఇచ్చిన పెట్టాను రద్దు చేసేందుకు విఆర్ఓ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పెద్దకడబూరు గ్రామంలో సర్వే



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు అంజినయ్య



డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నెంబర్ 466, 72 నందు నందవరం అంజినయ్యకు చెందిన పట్టా భూమిని ల్యాండ్ సీలింగ్ భూములుగా నమోదయ్యిందని, దీనిని మార్చేందుకు రైతు రెండు సంవత్సరాల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గంగులపాడు గ్రామ సర్వేయర్ సర్వే నెంబర్ 125/సీ భూమిని రీసర్వే చేయడం జరిగిందని, దానికి సంబంధించిన రిపోర్టును ఇవ్వడానికి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కారంచడంలో విఫలమైన సంబందిత అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ లలితా కుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, అంజినయ్య, కాసిం, వీరేష్, ఈరన్న, శివన్న, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**ముగతి గ్రామం సందర్శన.. సీఐ చిరంజీవి, ఎస్ఐ తిమ్మరెడ్డి..**

**ఎమ్మిగనూరు, నందవరం (తెలుగోడు), జనవరి 27 :**
సైబర్ క్రైమ్ నేరాలపై గ్రామస్తులు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ చిరంజీవి నందవరం ఎస్ఐ తిమ్మరెడ్డి అన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో ముగతి గ్రామంలో గ్రామ పెద్దలకు గ్రామస్తులకు విద్యార్థులకు రాత్రి పలు విషయాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు సిఐ చిరంజీవి, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వులు, ఎమ్మిగనూరు డిఎస్పి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు రూరల్ సిఐ చిరంజీవి, నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి సిబ్బందితో కలిసి



మాట్లాడుతున్న సీఐ చిరంజీవి, ఎస్ఐ తిమ్మరెడ్డి



మాట్లాడుతున్న సీఐ చిరంజీవి, ఎస్ఐ తిమ్మరెడ్డి

ముగతి గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారికి మహిళల భద్రత,రోడ్డు భద్రత మరియు సైబర్ క్రైమ్ లపై చైతన్యం గురించి తెలిపారు.ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు గురించి మహిళా భద్రత గురించి వారి కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించి,మహిళల భద్రత పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.చిన్నచిన్న విషయాలకు ఆవేశాలు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు,సమస్యలు ఉంటే తమను ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్,మండలం ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్,గ్రామ అధ్యక్షులు గుగిరి నర్సింహులు,కొండరెడ్డి, అక్బర్ బాషా, తాయన్న, ధనుజయ్, వినోద్ గౌడ్, రామకృష్ణ, ఈ నాగరాజు, మోష, దేవదాస్,కాడబూరి ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిబద్ధత చాటిన గ్రామ సర్పంచ్

**సొంత నిధులతో బోరుకు మరమ్మతులు సర్పంచ్ రామాంజనేయులు ఉదారత..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 27 :**
పెద్దకడబూరు గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న గ్రామ పంచాయతీ బోరు గత రెండు నెలలుగా పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను సీపీఐ ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లినట్లు సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ మంగళవారం తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన గ్రామ సర్పంచ్ పంచాయతీలో నిధులు లేకపోయినా వెనుకాడకుండా తన సొంత నిధులు వెచ్చించి బోరు మరమ్మతు పనులను తక్షణమే చేపట్టించి పూర్తి చేయించారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడటమే తన ప్రధాన లక్ష్యమని, ఎంత ఖర్చయినా వెనుకాడనని సర్పంచ్ స్పష్టం చేసినట్లు వీరేష్ పేర్కొన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించిన గ్రామ సర్పంచ్ రామాంజనేయులుకు సీపీఐ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితుల్లో, తక్షణ నిర్ణయం





బస్టాండ్ ఆవరణలో బోర్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తీసుకుని ప్రజలకు సేవ చేయడం సర్పంచ్ గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు నిధుల కొరత లేకుండా అందేవని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచులకు నిధులు సకాలంలో అందని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గ్రామాల పరిశుభ్రతతో పాటు ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్పంచులకు నిధులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఎల్లెల్సీ కాలువలో తేలిన గుర్తు తెలియని శవం

# ఎల్లెల్సీ కాలువలో గుర్తుతెలియని శవం లభ్యం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 27 :**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ చెరువు ఎల్లెల్సీ కాలువ తూము వద్ద మంగళవారం గుర్తుతెలియని యువకుడి శవం నీటిలో తేలియాడుతూ కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని కాలువ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు సుమారు 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, సుమారు 5.4 అడుగుల ఎత్తు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. శవం నీలం రంగు ఫుల్ డ్రాయర్, స్కై బ్లూ రంగు ఫుల్ షర్ట్ ధరించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం మృతుడి గుర్తింపు తెలియరాలేదని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. శవాన్ని ఎవరైనా గుర్తిస్తే లేదా సంబంధిత సమాచారం ఉంటే ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు (సెల్ : 9121101148)ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



ఎస్ఐ రమేష్ రెడ్డి

# 13 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఎస్ఐ రమేష్ రెడ్డి ..**

**కోసిగి (తెలుగోడు), జనవరి 27 :**
కోసిగి మండల పరిధిలోని కోల్మన్ పేట గ్రామ సమీపంలోని కంప చెట్లల ప్రాంతంలో అక్రమంగా పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు కోసిగి ఎస్ఐ రమేష్ రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. కంప చెట్లల శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ రమేష్ రెడ్డి మంగళవారం తన సిబ్బందితో దాడి చేసి 13 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.14,130 నగదును 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.కోసిగి మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకాలపాలు, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



అగ్రనేత రాహుల్ గాంధీని కలిసిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

# శ్రీ శ్రీ దస్తగిరి దౌలా సాబ్ ఉరుసు మహోత్సవం

**ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ..**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 27 :**
గువ్వల దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ దస్తగిరి దౌలా సాబ్ ఉరుసు మహోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.సమస్త ప్రజల శ్రేయస్సు, గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మతాలకతీతంగా ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవమే మన దేశానికి నిజమైన బలం అని పేర్కొన్నారు. ఇలాంటి ఉరుసు మహోత్సవాలు సామాజిక సమరసతను పెంపొందించి, ప్రజలను ఒక్కటిగా కలిపే మహత్తర సందర్భాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గువ్వల దొడ్డి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లోకడిమెట్ల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార వింగ్ విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా, గ్రామ అధ్యక్షుడు మల్లేష్,గ్రామ ఉపాధ్యక్షుడు ఉసెని, రాజీవ్ రెడ్డి యువసేన సభ్యులు గిడ్డయ్య, చిన్న మరివీడు కృష్ణా, నర్సింహులు, నాగరాజు, అంజి, రసూల్, లింగన్న, ఈరన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.



ఉరుసులో పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి . నాయకులను సన్మానిస్తున్న దృశ్యం



# కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

**విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :**
నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అతి సమీపంలో ఉన్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం ఏరియాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో అటవీశాఖ నగరవనాన్ని, పురావస్తు శాఖ పరిధిలోని కొండపల్లి ఖిల్లాను, ఇబ్రహీంపట్నంలో కృష్ణా గోదావరి నదుల కలయిక అయిన పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఎమ్మెల్యే వ?సంత కృష్ణ ప్ర?సాద్, పర్యాటక, అటవీ, పురావస్తు శాఖల అధికారులతో కలసి మంగళ?వారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొండపల్లి ఖిల్లా అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం ఆ నిధులను పట్టించుకోకుండా కోటను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన, విశాలమైన కోట కొండపల్లి ఖిల్లా అని, దీనికి పూర్వ వైభవం తేవడం ఎన్డీయే కూట?మి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బైపాస్ వరకు, అమరావతిని కలిపే ఐకానిక్ వంతెన అందుబాటులోకి వస్తే, రాజధాని నుంచి పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరుగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ విశ్లేషించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్?తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మూలపాడు సమీపంలోని 300 హెక్టార్ల అటవీ భూమిలో జూ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.
కృష్ణ, గోదావరి నదులు సంగమించే ఇబ్రహీంపట్నంలోని ఫెర్రి ఎగువ ప్రాంతమైన 'పవిత్ర సంగమం'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని ఇక్కడ రివర్? ఫ్రంట్? ఘాట్లను నిర్మించారన్నారు. అప్పట్లో ఇక్కడ కృష్ణా హారతులు చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చేవారన్నారు. పర్యాటకుల కోసం బోటింగ్? పాయింట్?ను ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి విధ్వంసంతో పాటే పవిత్ర సంగమాన్ని కూడా నిర్వీర్యం చేశారన్నారు. దీనికి కూడా పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు
ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి కోటపై హైదరాబాద్ గోల్కొండ తరహాలో లేజర్ షో 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద గతంలో నిలిపివేసిన కృష్ణా హారతిని పునరుద్ధరిస్తామని, బోటింగ్ పాయింట్?ను ఆధునీకరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని 'విజన్ 2047' డాక్యుమెంట్‌లో చేర్చామని, దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. కొండపల్లి ఖిల్లాపై ఉన్న కోటలో చారిత్రక విశేషాలు మాత్రం ఇప్పటికీ పదిలంగా ఉన్నాయన్నారు. అలనాటి ప్రాభవం కళ్లముందు కదలాడుతూనే ఉందన్నారు. తెలుగునాట పేరొందిన చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో కొండపల్లి కోట ముందువరుసలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొండపల్లి ఖిల్లా పూర్తిగా శిథిలావస్థకు చేరగా కూటమి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి పైగా శ్రమించి కొండపల్లి కోటకు మరమ్మతులు చేసి మళ్లీ ప్రాణం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రావాసులతో పాటు ప్రభుత్వాధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

**విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :**
గత ప్రభుత్వం ఆరాచక పాలన పై సమర శంఖం పూరించి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆనాడు చేపట్టిన యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేస్తున్న సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్మికుల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక సహకారంతో, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని 50 మంది కార్మికులకు మంగళవారం నూతన ఆటోలను పంపిణీ కార్యక్రమం జరిగింది. బి.ఆర్.టి.యస్ రోడ్డులో శారద కాలేజీ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరాతో పాటు తదితర నాయకులు హాజరయ్యారు.
టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్య?క్షుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రామారావు విగ్రహానికి ఎంపీ కేశినేని , మంత్రి వాసం శెట్టి సుభాష్,దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా నివాళులర్పించారు.
కార్మికులకు ఆటోలను అందజేసిన అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగర గమనంలో కార్మికులు వెన్నెముక వంటి వారని కొనియాడారు. కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా, వారికి ప్రత్యక్షంగా ఉపాధి మార్గాలు చూపడమే ధ్యేయంగా ఈ ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్మికుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ నెల 30 నాటికి మరో 20 మందికి ఆటోలు అందించి మొత్తం 70 కుటుంబాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు. టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ రాజు, మంత్రి వాసంశెట్టి సుభాష్ యువగ?ం పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి పాల్గొన్నారన్నారు. తాను కూడా ఆ పాద?యాత్రలో పాల్గొన్నానని గుర్తు చేశారు. యువనేత లోకేష్ నాలుగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలనుకున్నా..ఆనాటి ఆరాచక, దుర్మార్గ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. రాష్ట్రం మొత్తం లోకేష్ పాదయాత్ర చేసినా విజయవాడలో జరిగిన పాదయాత్ర ఒక రికార్డ్ గా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గొట్టుముక్కల రఘు మొదటి నుంచి కార్మికుల కష్టాల తీర్చాలని తపన పడుతుండేవాడని గుర్తు చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో రఘు నగరంలో ఏడు వేలమందితో మేడే చాలా ఘనంగా నిర్వహించాడని ప్రశంసించారు. గత ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా ధైర్యంగా బయటికి వచ్చి ఎన్నో సభలు నిర్వహించాడన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ.వి. సుధాకర్..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 27 :**
పాడి పశువులకు సరైన పోషణ అందిస్తూ, సకాలంలో చూలు కట్టించడం ద్వారా రైతులు ఆర్థికంగా మంచి లబ్ధి పొందవచ్చని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ.వి. సుధాకర్ సూచించారు. దువ్వూరు మండలంలోని కృష్ణంపల్లె గ్రామపంచాయతీలో పశుసంవర్ధక శాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం భారీ పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ, పాడి పరిశ్రమలో లాభాలు గడించాలంటే పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ వీర్యం,వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. దీని ద్వారా కేవలం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంటుందని, ఇది పాడి రైతులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. శిబిరంలో భాగంగా పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టారు. నట్టల నివారణ లో 1320 గొర్రెలు, మేకలకు మరియు 41 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. 8 పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స అందించారు. సాధారణ వైద్యం లో 55 పశువులకు సాధారణ వ్యాధుల నిమిత్తం చికిత్స చేశారు. 75 గొర్రెలకు ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో


పశులకు వైద్యం చేస్తున్న అధికారులు

జమ్మలమడుగు పశుసంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ వీర బ్రహ్మాము, జిల్లా పశు ఘూనాభివృద్ధి కార్యనిర్వాక అధికారి డాక్టర్ రాజా తిమ్మారెడ్డి, ప్రొద్దుటూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ధనుంజయ రెడ్డి, అలాగే కానగూడూరు పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్, ప్రతినిధి అమీర్, వైద్య సిబ్బంది లక్ష్మి కాంత్, అరిఫ్, మహిత, సుప్రజ పాడి రైతులు, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 27 :**
మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె పాఠశాల పూర్వ తెలుగు ఉపాధ్యాయుడు మాదన విజయకుమార్ ఆ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సభలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. మాదన విజయకుమార్ చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గత జూన్ మాసంలో జరిగిన బదిలీలలో మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు.
ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. 10వ తరగతి విద్యార్థులకు


10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించిన దృశ్యం

ప్రతి సంవత్సరం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యా సామాగ్రిని అందజేస్తూ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతుండడం పట్ల వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి పెంచలయ్య అభినందించారు.

# రవితేజ రెడ్డి ప్రథమ వర్ధంతి

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 27 :**
బద్వేల్ మున్సిపాలిటీ వల్లెలవారి పల్లెకు చెందిన బద్వేల్ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి అన్న మాధవరెడ్డి చిన్న కుమారుడు గుర్రంపాటి రవితేజ రెడ్డి ప్రథమ వర్ధంతిలో కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు


రవితేజ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ


రవితేజ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

శ్రీమతి కే విజయమ్మ, ఎపిఐఐసి డైరెక్టర్ వడ్డిబోయిన ప్రసాద్ రెడ్డి పాల్గొని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో గోపవరం తాసిల్దార్ త్రిభుషన్ రెడ్డి, జహంగీర్ భాష, బిగ్ బాస్, కొండ్రెడ్డి జయ సుబ్బారెడ్డి, కొండ్రెడ్డి గంగిరెడ్డి, నిమ్మకాయల గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాటూరు శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పి వి సుబ్బారెడ్డి తదితరలు భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకార సంక్షేమ సమితి

# శ్రీసత్యసాయి జిల్లా, మండల కమిటీ నూతన కార్యవర్గం

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 27 :**
పుట్టపర్తి పట్టణంలోని చిత్రావతి రోడ్డు గంగమ్మ గుడి ఆవరణలో నిర్వహించిన మత్స్యకార సంక్షేమ సమితి సమావేశంలో జిల్లా మండల కమిటీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. సత్యసాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జైసాయి, జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి రాము, కోశాధికారిగా జ్యోతి సురేష్, మండల అధ్యక్షులుగా మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్ది రమేష్‌కు రాష్ట్ర కమిటీ సభ్యులు దూపంపల్లి కిష్ట శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలని ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకార సంక్షేమ సమితి విద్య ,వైద్యం, భక్తి,


కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు



మత్స్యకార సంక్షేమ సమితి నూతన కార్యవర్గ సభ్యులు

క్రీడలు, స్వయం ఉపాధి, మహిళా ఆర్థిక స్వావలంబన, సురక్ష, పర్యావరణం తదితర అంశాలపై నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు . ఏప్రిల్ 8, 9 శ్రీశైలంలో జరుగు రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి సాంప్రదాయ మత్స్యకార కులస్తులందరూ తప్పకుండా రావాలని అన్నారు. మహిళలు ఓనం చీరలు, పురుషులు తెల్లచొకా తెల్ల పంచ తప్పకుండా కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నపాటి వెంగముని, రాష్ట్ర కార్యదర్శి ఎక్కలూరు నారాయణమూర్తి, రాష్ట్ర విద్యా కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, మత్స్య నారాయణస్వామి, దేవాలయం డైరెక్టర్ చిన్న ఓబులేసు, అనంతపురం జిల్లా పూర్వ అధ్యక్షులు మూలంబోయిన శివకుమార్, సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ పాల్గొన్నారు.

# ఈహెచ్‌ఆర్ అమలుపై వైద్యాధికారులతో సమావేశం

## అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్..

**యాడికి (తెలుగోడు), జనవరి 27 :**
ప్రభుత్వ వైద్యశాలల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్‌ఆర్) అమలుపై సాధ్యాసాధ్యాలపై ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్ ఆధ్వర్యంలో మంగళవారం యాడికి ప్రభుత్వ వైద్యశాలలో అధికారులు సమావేశమయ్యారు. ఈహెచ్‌ఆర్ అమలులో యాడికి ప్రభుత్వ వైద్యశాలను పైలట్ ప్రాజెక్ట్ ఎంపికచే శారు. ఈహెచ్‌ఆర్ ఎంతవరకు అమలుచేయవచ్చు, దీనిపై అవగాహణ చర్యలు అమలులో అవరోధాలు వంటి విషయాలు చర్చించారు. ఈహెచ్‌ఆర్ అమలైతే ప్రతి రోగికి ఒక ఐడీనెంబర్ కేటాయింపు, కేస్ స్టడీ లాంటి అన్ని వివరాలు అందులో నమోదుచేస్తారు. చికిత్స కోసం రాష్ట్రంలోని ఏ వైద్యశాలకు వెళ్లినా పేషంట్ వివరాలు, రోగాలు గతంలో తీసుకున్న వైద్య చికిత్స లాంటి వివరాలన్ని ఇందులో నమోదై ఉంటాయి. పైలట్ ప్రాజెక్ట్ ఎంపికైన యాడికి ప్రభుత్వ వైద్యశాలలో ఈహెచ్‌ఆర్ అమలుపై పూర్తివివరాలతో త్వరలో డీఎంహెచ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈహెచ్‌ఆర్ అమలు అయితే రోగులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. సమావేశంలో ఎంపీడీవో వీర రాజు. ఏపీవో మద్దిలేటి పాల్గొన్నారు.


ఈహెచ్‌ఆర్ అమలుపై వైద్యులు ఎంఈఓతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్


మాట్లాడుతున్న ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్

# గ్రామ సమస్యలు పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకోండి

## ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 27 :**
ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె, గార్లదిన్నె గ్రామాల్లో ఉన్న సమస్యలు పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆర్‌యుఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ పెసల దీన్నే మరియు గార్లదిన్నె గ్రామలలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి పంచాయతీ సెక్రెటరీ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారం. గ్రామాలలో డ్రైనేజీ కాలువలకు సంబంధించి ముఖ్యంగా గార్లదిన్నె గ్రామంలో రెండు నెలల క్రితం మున్సిపాలిటీ పనిచేసే కార్మికుడు అనారోగ్యంతో చనిపోతే పంచాయతీ సెక్రెటరీ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. రెండు నెలల నుండి డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయకపోవడంతో ఎక్కడ మురికి నీళ్లు అక్కడ ఆగి దోమలు ఈగలు కూర్చుని పిల్లలకు గ్రామ ప్రజలకు తీరని ఇబ్బంది కలిగి అనారోగ్య పాలవున్నారన్నారు. గ్రామాల్లో ఎలాంటి శానిటేషన్ కూడా చేయడం లేదని కొత్తగా వేసిన వీధి బల్బులు కొన్ని వెలగడం లేదన్నారు. కొన్ని స్తంభాలకు అసలు వీధి బల్బులే లేవన్నారు. నీటి సమస్య పరిష్కారానికి పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆయన పైన విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు


కాలువల్లో పేరుకుపోయిన చెత్త

# విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన ఎయిమ్స్ బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు

**విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ బిఎస్సీ నర్సింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. కేంద్ర ఆరోగ్య కుంటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా " ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధత"పై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ లో సమావేశమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్, డాక్టర్లు, నర్సులు విపత్తుల ప్రమాద తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలను ఏపిఎస్డీఎంఏ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ తెలియజేశారు. ప్రతి నర్సింగ్ విద్యార్థి విపత్తు స్వచ్ఛంద సేవకులుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా భారీ ప్రమాదాలు, విపత్తులు, కోవిడ్-19 వంటి ఇతర మాస్ క్యాజువాలిటీ సంభవించినపుడు వెంటనే స్పందించి ప్రాణ నష్టాన్ని వీలైనంత తగ్గించగలమన్నారు. ఇందులో విపత్తు నిర్వహణకు సంబంధించి హాస్పిటల్ ప్రణాళిక, హాస్పిటల్స్ ముందస్తు సంరక్షణ చర్యలు, అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తుల సంసిద్ధత, ప్రతిస్పందన, ముందస్తు పరికరాల అవసరాలను వివరించారు. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్లో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అమలు చేసే ప్రణాళికలు, ఎమర్జన్సీ రెస్పాన్స్ గురించి ప్రాజెక్టు మేనేజర్లు బస్వంత్, సతీష్ తెలిపారు. జిఐఎస్ లో హాస్పిటల్స్ మ్యాపింగ్, అందుబాటులో ఉన్న అంబులెన్స్ వివరాలు, డెసిషన్ రెస్పాన్స్ వంటి ఇతర సమాచారాన్ని జిఐఎస్ ఎక్స్పర్ట్ హరీష్ వారికి తెలియజేశారు.


ఇ సైకిల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో టిడిపి నేతలు

# ఇ సైకిల్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 27 :**
టిడిపి పార్టీ కార్యాలయంలో ఇ సైకిల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి కోరారు. 35 వేలు విలువ చేసే ఇ సైకిల్‌లను సబ్సిడీ ద్వారా 23,999 రూపాయలకే స్వయం సహకారం సంఘ మహిళలకు మొదటి నగదుగా 5 వేల జమచేసి నెలవారీగా రుణాన్ని జమ చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామరాజు నాయక్, భాస్కర్, ఆదిల్, దివాకర్, మురళి ,వెంకటరమణ, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 27 :**
డ్రగ్స్ నిర్మూలనతోనే ప్రజా ఆరోగ్యం మెరుగుపడుతుందని విజాలాపురం ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పూజిత, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ పేర్కొన్నారు. మంగళవారం విజలాపురం లో డ్రగ్స్ నిర్మూలన మన బాధ్యత కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. విద్యార్థుల దేశంలోనే చెడు అలవాటులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ బాలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు


డ్రగ్స్ నిర్మలనపై ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు



మంటల్లో కాలిపోయిన పూరిళ్లు

## గులుమూరులో అగ్ని ప్రమాదం రెండు పూరిల్లు దగ్ధం

### బాధితులకు ఆర్థిక సహాయం.. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ..

**హిరమండలం (తెలుగోడు), జనవరి 27 :**
మండలంలోని గులుమూరు గ్రామం లో అగ్ని ప్రమాదం సంభవించింది.మంగళవారం అగ్ని ప్రమాద బాధితులకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆర్థిక సహాయం అందజేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి సోమవారం అర్థ రాత్రి చోటు చేసుకున్న అగ్నిప్రమాద లో గార.గౌరమ్మ ,పాసి.చిన్నమ్మ ,పురిల్లు బూడిదయ్యాయి. సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో బాధితులు నిరాశ్రయులయ్యారు.దీంతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బాధితులను పరామర్శించి ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు రైస్ ప్యాకెట్లు తోపాటు ఆర్థిక సహాయం ఆయన అందజేశారు.ప్రభుత్వ ఆర్థిక సహాయం అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ ఇళ్లు బాధితులకు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతి రావు, సర్పంచ్ కోటేశ్వరరావు, టిడిపి హిరమండలం పట్టణ అధ్యక్షులు డాక్టర్ పి శ్రీధర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

## పెండింగ్ ఉపాధి హామీ పనులు వెంటనే పూర్తి చేయండి

### ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 27 :**
ఉపాధి హామీ కింద చేపట్టిన పనులు ఎక్కడా పెండింగ్ లో ఉండకూడదని వాటిని వెంటనే పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ డిఈ, ఏఈలు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో ఇప్పటివరకు ఎన్ని పనులు జరుగుతున్నాయి. అవి ఎంతవరకు వచ్చాయన్న విషయాల గురించి ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసి మస్టర్లు క్లోజ్ చేయాలన్నారు. అలాగే కొత్త పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూలీలకు ఇబ్బంది కలగకూడదని కొత్త పనులు వెంటనే ప్రారంభం కావాలన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితుల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..**

రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం ఆరు మండలాలకు సంబంధించి 55 మందికి గాను 23 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇప్పటివరకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ కింద మొత్తం 7 కోట్ల 75 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఎలాంటి సాయం అడిగినా చేస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో ఎక్కడా ఇబ్బంది పడకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం అని.. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజలు తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...



లబ్దిదారులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే సునీత

## చారిత్రాత్మక మైలురాయి.. నారా లోకేష్ యువగళం

**విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :**
రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర నాంది పలికింది...ఆ పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభమై మూడు వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప?విత్ర సంగమం పరిశీలనకు వచ్చిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వేడుకల్లో పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. "జై లోకేష్.. జై జై లోకేష్" అంటూ నినాదాలతో ఫెర్రీ ఘాట్ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర, రాష్ట్రంలోని యువత, రైతులు, మహిళల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఒక వేదికగా నిలిచిందని కొనియాడారు. మొత్తం 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో లోకేష్ ప్రజల కష్టాలను స్వయంగా చూశారని గుర్తు చేశారు. ఈ పాదయాత్ర ఇచ్చిన ధైర్యంతోనే గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించిందని, నేడు లోకేష్ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ, ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని లోకేష్ సాగించిన ఈ యాత్ర తెలుగుదేశం పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్య?నిర్వ?హ?క కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రావాసులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమానం.. దద్దరిల్లిన కుడితిపాలెం

### యువగళం పాదయాత్ర 3 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ.. మంత్రి గొట్టిపాటి రవికుమార్ .. ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ..

**ఇందుకూరుపేట (తెలుగోడు), జనవరి 27 :**
ఇందుకూరుపేట మండలం కుడితిపాలెంలో అభిమానం ఉప్పొంగింది. తమ నాయకులు గ్రామానికి రాగా.. యువగళం పాదయాత్ర విజయ యాత్ర అద్భుతంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొనగా సుమారు 2 కిలో మీటర్ల మేర సాగిన యాత్ర వెంట వేలాదిమంది ప్రజలు, అభిమానులు పాదం కలిపి తమ సంతోషాన్ని వెల్లడించారు.యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి కావడం పై జేజేలు పలికారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్,ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు యువగళం పాదయాత్ర ఫోటో గ్యాలరీ ను సందర్శించారు.ప్రజలు నారా లోకేష్ ని ఆదరించడం, ప్రజలతో మమేకం అవడం వంటి వాటిని పరిశీలించారు. అనంతరం 3.61 కోట్లతో నిర్మించిన 33/11 కె.వి సబ్ స్టేషన్‌ను నేతలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ ద్వారా కోవూరు నియోజకవర్గ పరిధిలో 90 కోట్ల రూపాయలతో విద్యుత్ శాఖ ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు.కోవూరు ప్రాంత రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పట్టుబట్టి దాదాపు 7 కోట్ల వ్యయంతో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు సాధించుకున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కిసాన్ సెజ్ రానున్న భారీ పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తానని మంత్రి గొట్టిపాటి హామీ యిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక లో ఓల్టేజ్ సమస్య నివారించేందుకై రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం పై చూపిన శ్రద్ధ విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టలేదన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి వివరించారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇందుకూరుపేట మండల వాసుల దశాబ్దాల లో ఓల్టేజ్ సమస్యకు కుడితి పాళెంలో సబ్ స్టేషన్ నిర్మాణంతో పరిష్కారం దొరికిందన్నారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే 2023 జనవరి 27 ఒక చారిత్రిక ఉద్యమానికి పునాదులు వేస్తూ భావితరాల అభివృద్ధి కోసం ఊపిరి పోస్తూ నారా లోకేష్ యువగళం ప్రారంభం కావడం నిజంగా ఆంధ్రప్రదేశ్ పాలిట అదృష్టంగా అభివర్ణించారు. అమరావతి ఆగిపోవడం, పారిశ్రామిక ప్రగతి ఆగిపోయి ఉపాధి అవకాశాలు లేక యువత దిక్కుతోచని స్థితిలో యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణం కోసం ప్రజల తరుపున సమాజానికి ధైర్యం నింపుతూ భవిష్యత్తు కి ఆశలు రేపుతూ నవగళం వినిపిస్తూ అభివృద్ధి లక్ష్యంగా సాగిన 3132 కిలోమీటర్ల యాత్ర... ఏపీ రాజకీయ చరిత్రలో ఎప్పటికీ చెరగని ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.యువగళం కేవలం ఒక వ్యక్తి వేసిన అడుగు కాదని, అది ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు కోసం లక్షలాది మంది గుండెల్లో రగిలిన ఆశల విప్లవమన్నారు.యువగళం పాదయాత్ర సామాన్యులకు నేనున్నానంటూ అండగా నిలిచి భరోసా యిచ్చిన మహా ప్రస్థానమని వాఖ్యానించారు. అభివృద్ధి లక్ష్యంగా సాగిన ఈ 3132 కిలోమీటర్ల యాత్ర... ఏపీ రాజకీయ చరిత్రలో ఎప్పటికీ చెరగని ఒక సువర్ణ అధ్యాయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన సిఎం చంద్రబాబు నాయుడుని ఈ సందర్భంగా ఆమె అభినందించారు.కోవూరు నియోజకవర్గ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరికొన్ని సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుటుంబంతో తనకున్న అనుబంధం మరియు మంత్రిగా గొట్టిపాటి పనితీరు గురించి కొనియాడారు.నెల్లూరు జిల్లాలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ వేమిరెడ్డి దంపతులు ప్రజాసేవకు పర్యాయపదంగా అభివర్ణించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైనాన్ని వివరించారు .



ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

## ప్రభుత్వ స్థలంలోని కట్టడాలను తొలగించండి

### నివేదికలు ఇవ్వని అధికారులపై ఆగ్రహం.. తహసీల్దార్ సోమ్లా నాయక్ ..

**సంగం (తెలుగోడు), జనవరి 27 :**
సంగం చెక్‌పోస్టు సమీపంలోని ఎన్‌హెచ్ రోడ్డులో సర్వే నంబర్. 249లో చేపట్టిన నిర్మాణం పనులను వెంటనే తొలగించాలని తహసీల్దార్ సోమ్లా నాయక్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడైనా ఎవరైనా ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపడితే వాటిని వెంటనే తొలగించేస్తామని ఇందుకు స్థానికులు సహకరించాలని అన్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న నిర్మాణాలపై విచారణ చేయాలని రెవెన్యూ విఆర్వో. ఆర్ఐ లను ఆదేశించారు. విచారణ చేసిన అధికారులు ఎటువంటి నివేదికను ఇవ్వకపోవడంతో వారిపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక సమస్య వచ్చినప్పుడు దానిని పరిష్కరించేందుకు కాలయాపన చేయవద్దని వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. కాలయాపన జరుగుతా ఉంటే సమస్యలు ఎక్కువ అవుతాయని అలా సమస్యలు పెరిగితే పనులు ఎప్పటికీ పరిష్కరించాలని ఆయన అధికారులను మందలించారు.

అంతకుముందు తహసీల్దార్ ఎన్‌హెచ్ రోడ్డుకు సంబంధించిన అధికారులతో మాట్లాడారు. వెంటనే అక్రమ కట్టరాలను తొలగించాలని అవసరమైతే తమ సిబ్బంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు తహసీల్దార్‌తో మాట్లాడుతూ వాళ్ళని పిలిపించామని వాయిదాలు



ప్రభుత్వ స్థలంలో ఉన్న కట్టడాలు



సంగం తహసీల్దార్ సోమ్లా నాయక్

తెలుపుతున్నారని సమాధానం తెలిపారు. రికార్డులు పరిశీలించాలే తప్ప ప్రభుత్వ భూమిలోని నిర్మాణాలపై ఎవరినీ పిలవాల్సిన అవసరం లేదన్నారు. సర్వే చేశామా అధికారులను పక్కనపెట్టి తొలగించామా అన్నట్లుగా పైన చేయాలి తప్ప ఒకరి కోసం ఎదురు చూడకూడదని అన్నారు.బుధవారం మండల సర్వేయర్ ఆర్ అండ్ బి అధికారులు కలిసి ముందు హద్దులు ఏర్పాటు చేసుకొని కట్టడాలు అంతవరకు తొలగించాలని అన్నారు.

సర్వే నంబర్ 249 లో కాలువ ఉందని ఆయకట్టు రైతులు వెల్లడిస్తున్నారు. ఆ కాలవను ఇప్పుడు నిర్మాణం చేపడుతున్న వ్యాపారులు పూడ్చివేశారన్నారు. ఈ విషయం పత్రికలలో రావడంతో అధికారులకు ఆయకట్టు రైతులు తెలిపారు. అక్కడ పారుదల కాలవ లేకుంటే ఎన్ హెచ్ రోడ్డు అధికారులు కల్వర్టు తూము ఏర్పాటు ఎందుకు చేశారని. ఆ కాలవ ఎర్ర చెరువుల వద్ద నుండి ఆయకట్టుకు ఎందుకు సాగునీరు అందిస్తున్నారని సమాచారం తెలపాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉందని ఆయకట్టు రైతులు అంటున్నారు.

కొన్ని సంవత్సరాలుగా ఉన్నట కాలవను ఇప్పుడు లేదు అంటూ వ్యాపారస్తులు అడ్డం తిరగడం ఎంతవరకు న్యాయమని ఆయకట్టు రైతులు అంటున్నారు. సుమారు 100 ఎకరాల పొలం ఈ కాలవ కింద సాగుబడి ఇప్పటికీ జరుగుతోందన్నారు. ఇక్కడ జరుగుతున్న కట్టుబడికి సంబంధించిన భూమికి ఎటువంటి కన్వర్షన్ చేయలేదని కన్వర్ష చేశామని చెప్పుకుంటున్నారే తప్ప ఎటువంటి ఆధారాలు లేవని ఆరోపించారు.

ఈ విషయంలో కన్వర్షన్ చేసిన పట్టా స్థలంలో కట్టుబడి కట్టాల్సిందే తప్ప ప్రభుత్వ స్థలంలో కడితే సహించేది లేదని తాసిల్దార్ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కాకర్ల ఆదేశాలతో నూతన బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు

**ఉదయగిరి/వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 27 :**
వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన తలుపుల రమేష్‌కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడంతో బాధితుడి తల్లికి బ్యాంక్ అకౌంట్ లేకపోవడంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో స్థానిక యువ నాయకులు మారినేని రామకృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరుపున బ్యాంకు కరస్పాండెంట్ కేసరపు సుధాకర్ మంగళవారం నాడు బాధిత కుటుంబ తల్లి తలుపుల సునీత వద్దకు వచ్చి నూతన బ్యాంక్ అకౌంట్ ఏర్పాటుకు అవసరమైనటువంటి ఈకేవైసీతో పాటు దరఖాస్తు భర్తీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ షాక్కు గురైన రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించింది. ప్రభుత్వం అందిస్తున్నటువంటి నష్టపరిహారం త్వరలోనే నూతన బ్యాంకు అకౌంట్లో జమ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తమ గ్రామ గిరిజనులకు జరిగినటువంటి సంఘటనకు చెల్లించి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీరు కుటుంబాలతో 50,000 చొప్పున లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నష్టపరిహారం మంజూరు కృషి చేయడం ఆయన నియోజవర్గ ప్రజలపై చూపుతున్నటువంటి అభిమానం అలాగే ప్రజల యొక్క కష్టాలను గుర్తించి స్పందిస్తున్నటువంటి వైనాన్ని గతంలో ఏ శాసనసభ్యులు స్పందించలేదని అటువంటి నిజమైన సేవ తత్వం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా నిజమైన ప్రజా సేవకులను చూస్తున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి శీను, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



బాధితురాలికి బ్యాంకు ఖాతా తెరిపిస్తున్న దృశ్యం





మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

## బ్యాంకు ఉద్యోగుల న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 27 :**
బ్యాంకు ఉద్యోగులు వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయాలని చేపట్టిన సమ్మె పూర్తిగా న్యాయసమ్మతమైందని, ఈ పోరాటానికి సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురంలో ఇండియన్ బ్యాంకు నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదగా టవర్ క్లాక్ వరకు ర్యాలీ, అనంతరం మానవహారం , ఇండియన్ బ్యాంకు దగ్గర జరిగిన సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు.
ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరు పూర్తిగా డిజిటల్, ఆన్?లైన్ విధానాలకు మారినా పని గంటలు పెరిగినా, పనిభారం పెరిగినా, సిబ్బంది తగ్గినా, కాంట్రాక్టీకరణ పెరిగినా ఉద్యోగుల పని జీవన సమతుల్యత గురించి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అమానుషమని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్, ఎల్?ఐసీ, జిఐసి, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 రోజుల పని విధానం ఉన్నప్పటికీ, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం అమలు చేయకపోవడం స్పష్టమైన వివక్ష అని సిఐటియు ఆరోపించింది. ఇది కేవలం పని రోజుల సమస్య కాదు , ఇది ఉద్యోగుల ఆరోగ్యం, కుటుంబ జీవితం, మానసిక స్థితి, మానవ గౌరవానికి సంబంధించిన అంశం అని తెలిపారు. ఇక ఒకవైపు బ్యాంకులను విలీనం చేస్తూ, ప్రైవేటీకరణ దిశగా నెట్టేస్తూ, మరోవైపు ఉద్యోగుల హక్కులను నిర్లక్ష్యం చేయడం మోడీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి అని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో నడిచే బ్యాంకులను కార్పొరేట్ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మిక హక్కులను బలహీనపరిచే నాలుగు లేబర్ కోడ్స్, ఉపాధి హామీ చట్టంలో మార్పులు, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు, విత్తన బిల్లు వంటి కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించి వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయకపోతే, ఈ పోరాటం దేశవ్యాప్తంగా మరింత విస్తృతమవుతుందని, అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తారని సిఐటియు హెచ్చరించారు. కార్మికుల సహనం బలహీనత కాదని, ప్రభుత్వ మొండి వైఖరి కొనసాగితే సామూహిక ప్రతిఘటన తప్పదని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు ఏటీఎం నాగరాజ్, ముత్తుజ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### డ్రగ్స్‌పై పోలీసుల 'దండయాత్ర'.. భారీగా యాంటీ డ్రగ్స్ సైకిల్ ర్యాలీ

**విజయవాడ (తెలుగోడు), జనవరి 27 :**
మత్తు పదార్థాల రహిత సమాజమే లక్ష్యంగా యన్టీఆర్ జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన "డ్రగ్స్?పై దండయాత్ర" కార్యక్రమం మంగళవారం ఇందిరా గాంధీ మున్సిప?ల్ స్టేడియంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మంత్రి వంగలపూడి అనిత, మంత్రి సత్యకుమార్ యాదవ్ , ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా , కలెక్టర్ లక్ష్మీశా , విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు క్షేత్రస్థాయిలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా డ్రగ్స్ పై దండయాత్ర కార్య?క్ర?మాన్ని చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక చైతన్య కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్ల వల్ల ఎంతోమంది యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లుల కన్నీళ్లు తుడిచేందుకే ఈ పోరాటమన్నారు.
గతంలో నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలు డ్రగ్స్?కు బానిసలై పడుతున్న బాధలను పంచుకున్నారని ఎంపీ కేశినేని శివ?నాథ్ గుర్తు చేశారు. "ఆ తల్లుల ఆవేదన విన్నప్పుడు నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అటువంటి ఎంతోమంది కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'డ్రగ్ ఫ్రీ ఏపీ' నినాదంతో ముందుకు సాగుతున్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషించడం విశేషమని ఎంపీ కేశినేని శివ?నాథ్ కొనియాడారు. హోం మంత్రి వంగలపూడి అనిత ఒక మహిళగా తన శాఖ ద్వారా డ్రగ్స్ రవాణా నియంత్రణలో , అవగాహన కల్పించడంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, విద్యార్థులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

## మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చన్మయి శ్రీపాద.....

చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంలే..లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే వృత్తిపరమైన నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలివెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ. 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.



# 20 ఏళ్లు పూర్తి చేసుకున్న హ్యాపీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను అభిమానులు ప్రస్తుతం ట్రెండ్ చేస్తున్నారు.

# విలనిజం పండించాలనుందన్న తరుణ్



ఓంశాంతితో కల నెరవేరిందన్న ఈశా రెబ్బా

ప్రతినాయకుడిగానూ సత్తాచాటాలని ఉందని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నటుడిగా కంటే డైరెక్టర్‌గా ఉండడమే తనకు ఇష్టమన్నారు తరుణ్ భాస్కర్. కానీ, జీవితంలో ఒక్కసారైనా పూర్తి నెగెటివ్ రోల్‌లో నటించాలనే కోరిక ఉందన్నారు. ఆయన, ఈషారెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడు. మళయాల మూవీ 'జయ జయ జయ జయహే' కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తరుణ్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఇకపోతే ఎప్పట్నుంచో తాను ఎదురు చూస్తున్న పాత్ర ఈ సినిమాతో దొరికిందని, దాంతో ఇందులోని శాంతి పాత్రని వందశాతం మనసుపెట్టి చేశానన్నారు ఈషారెబ్బా. స్వతహాగా తనకు యాక్షన్ ప్రధానమైన సినిమాలంటే ఇష్టమనీ, ఈ సినిమాలోని యాక్షన్ కోణం కూడా తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. అచ్చ తెలుగు కథానాయికైన ఈషారెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలో నటించారు. ఇందులో తరుణ్‌భాస్కర్ కథానాయకుడు. మంచి కథతో రూపొందిన సినిమా ఇది. అబ్బాయిలు, అమ్మాయిలు... అందరూ కనెక్ట్ అయ్యే బలమైన కథ. ఆలోచన రేకెత్తించే సందేశం ఉన్నా, అది కూడా హాస్యకోణంలోనే ఉండటం ఈ సినిమా ప్రత్యేకత. నేను శాంతి అనే యువతిగా కనిపిస్తా. కరోనా సమయంలో నేను నేర్చుకున్న మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఈ పాత్రకి బాగా పనికొచ్చిందన్నారు. గోదావరి నేపథ్యంలో సాగే ఈ కథలో పాత్రలన్నీ ఆ యాసలో మాట్లాడుతుంటాయి. నేను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా, మా అమ్మ తరపు బంధువులంతా రాజమండ్రికి చెందినవారే. అక్కడికి పండగలప్పుడు వెళ్లి వచ్చేదాన్ని. దాంతో నాకు ఆ యాస మాట్లాడటం పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. తరుణ్‌భాస్కర్ మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుని డబ్బింగ్ చెప్పారు. సినిమాలో చెంపదెబ్బకు సంబంధించిన సన్నివేశాలు చాలానే ఉంటాయని ముందే తెలుసు. అయితే చట్నీ అంటిన చేత్తో కొట్టే సన్నివేశంలో నిజంగానే గట్టిగా కొట్టారు తరుణ్ భాస్కర్. సన్నివేశం పండాలని, చట్నీ ముఖానికి అంటుకోవాలని దర్శకుడు నిజంగానే కొట్టమన్నారట. ఆ సన్నివేశంలో కనిపించే నా కన్నీళ్లు నిజమైనవే. సన్నివేశం పూర్తయ్యాక నిజంగానే ఏడ్చేశానన్నారు.

.......................................................

# ఎన్టీఆర్ అభిమానులకు పండుగ వార్త



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

# ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి క్రేజీ అప్‌డేట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్దలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.